


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
గురువారం 25 సెప్టెంబర్ 2025
పేజీలు : 10

# కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి



అక్టోబర్ 20 నుండి నవంబర్ 7 వరకు నిర్వహించనున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై బుధవారం జిల్లా కలెక్టర్ దేవరకద్ర నియోజకవర్గం శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి తో కలిసి సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం

# అంతర్జాతీయ మత్స్య రవాణా,కేంద్రం,మహిళ పెట్రోల్ బంక్ స్థలలాని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు



పెబ్బేరు మండలం (వై) శాగాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబరు 163, 162, 143 లో గల పది ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని తహసిల్దార్ మురళి చూపించారు. అంతర్జాతీయ స్థాయిలో చేపల రవాణా, హెూల్ సేల్ మార్కెట్ యూనిట్ ను వనపర్తి జిల్లాకు మంజూరు కాగా అందుకు అవసరమైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్ బంకు ఏర్పాటు కొరకు పెబ్బేరు మండలం తోమాల పల్లి శివారులో జాతీయ రహదారి పక్కన స్థలం పరిశీలించారు. సర్వే నెంబర్ 104 లో ఖాళీగా ఉన్న 30 గుంటల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు.

# గ్రామీణ రెవిన్యూ వ్యవస్థకు పునరుజ్జీవన

-కొత్త గ్రామ పాలన అధికారుల శిక్షణ మరియు అవగాహన

-ప్రజలకు సులభ,వేగవంతమైన సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్



ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా గ్రామ పాలన అధికారులు,లైసెన్స్ సర్వేయర్లు పని చెయాలని రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రెవిన్యూ వ్యవస్థను పూర్వ వైభవానికి తీసుకురావాలని లక్ష్యంగా,ప్రతి రెవిన్యూ గ్రామంలో కొత్తగా నియమించిన గ్రామ పాలన అధికారులు మరియు లైసెన్స్ సర్వేయర్లు తమ విధుల పట్ల పూర్తి అవగాహనతో ఉండి, తమ పరిధిలోని రెవిన్యూ వ్యవహారాలను నిర్వర్తిస్తూ,ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ భవనంలో జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన గ్రామ పాలన అధికారులు,లైసెన్స్ సర్వేయర్ లతో రెవిన్యూ అంశాలపై అదనపు కలెక్టర్ పి అమరేందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాస్టలాడుతూ రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంచుతూ పనిచేయాలని,రెవిన్యూ అధికారులు గ్రామస్థాయి నుంచే అవినీతి రహితంగా, పారదర్శకంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

# ప్రభుత్వానికి అందించే సీఎంఆర్ రైస్ ను 100% అందించాలి

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ భవనంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్ సమక్షంలో రైస్ మిల్లర్లతోపాటు పౌరసరఫరాల శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఖరీఫ్ 2024-25 మరియు రబీ 2024-25 సీజన్లలో రైస్ మిల్లర్ల ద్వారా సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) అందజేయడంపై,రాబోయే ఖరీఫ్ సీజన్ ఏర్పాట్లపై కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి ప్రతి మిల్లర్ తమ మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగా బ్యాంకు గ్యారంటీ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని,ఇది సమర్పించని మిల్లర్లు సీజన్‌లో పాల్గొనే అర్హత కోల్పోతారని అన్నారు.సీఎంఆర్ రికవరీ పూర్తిస్థాయిలో జరగాలని, రికవరీలో నిర్లక్ష్యాన్ని సహించబోమని,రబీ సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందించాల్సిన డెలివరీ తక్కువగా ఉందని ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా మిల్లర్లు వంద శాతం బియ్యాన్ని ప్రభుత్వానికి అందించేలా చర్యలు



తీసుకోవాలని,రాబోయే సీజన్లలో సీఎంఆర్ రికవరీ పూర్తి స్థాయిలో జరిగేలా జిల్లా స్థాయి అధికారులు కఠినంగా పర్యవేక్షించాలన్నారు. మిల్లర్లు సమయానికి సీఎంఆర్ బియ్యం అందజేస్తే నాగర్ కర్నూల్ జిల్లాకు రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు వస్తుందని జిల్లా ప్రతిష్టను కాపాడే బాధ్యత మిల్లర్లపై కూడా ఉందని తెలిపారు.అనంతరం మిల్లర్లు తమ సమస్యలను జిల్లా కలెక్టర్కు తెలుపగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సమావేశానికి జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు,డిఎం సివిల్ సప్లై రాజేందర్, సంబంధిత విభాగాల అధికారులు,జిల్లా రైస్ మిల్లర్లు హాజరయ్యారు.

# గ్రామీణ రెవిన్యూ వ్యవస్థకు పునరుజ్జీవన



-కొత్త గ్రామ పాలన అధికారుల శిక్షణ మరియు అవగాహన

-ప్రజలకు సులభ,వేగవంతమైన సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 24ప్రజా జ్యోతి** ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా గ్రామ పాలన అధికారులు,లైసెన్స్ సర్వేయర్లు పని చెయాలని రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రెవిన్యూ వ్యవస్థను పూర్వ వైభవానికి తీసుకురావాలని లక్ష్యంగా,ప్రతి రెవిన్యూ గ్రామంలో కొత్తగా నియమించిన గ్రామ పాలన అధికారులు మరియు లైసెన్స్ సర్వేయర్లు తమ విధుల పట్ల పూర్తి అవగాహనతో ఉండి, తమ పరిధిలోని రెవిన్యూ వ్యవహారాలను నిర్వర్తిస్తూ,ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ భవనంలో జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన గ్రామ పాలన అధికారులు,లైసెన్స్ సర్వేయర్ లతో రెవిన్యూ అంశాలపై అదనపు కలెక్టర్ పి అమరేందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాస్టలాడుతూ రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంచుతూ పనిచేయాలని,రెవిన్యూ అధికారులు గ్రామస్థాయి నుంచే అవినీతి రహితంగా, పారదర్శకంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.జీపీఓలు మరియు లైసెన్స్ సర్వేయర్లు గ్రామీణ స్థాయిలో ప్రజలకు మరియు రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని,రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూభారతి చట్టాన్ని అమలు చేయడానికి ప్రతి గ్రామానికి అధికారులు నియమించబడినట్లు తెలిపారు.రెవిన్యూ రికార్డుల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజల భూ హక్కులు,భూసరిహద్దుల పరిరక్షణలో ముఖ్యమైన పాత్ర పోషించాలని చెప్పారు. ప్రజలకు





సులభంగా,వేగంగా సేవలు అందించే విధంగా గ్రామ స్థాయిలో రెవిన్యూ వ్యవస్థను నడిపించాలని సూచించారు. ప్రజలతో సాన్నిహిత్యంగా ఉండి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా స్మార్ట్ సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి గ్రామ పాలన అధికారిపై ఉందని, గ్రామీణ ప్రజలు, రైతులకు నేరుగా సేవలు అందించేందుకు జీపీఓలు, సర్వేయర్లు ఉండాలని, భూభారతి చట్టం అమలులో గ్రామ పాలన అధికారులు మరియు లైసెన్స్ సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని, రెవిన్యూ రికార్డుల నిర్వహణపై పూర్తి అవగాహన అవసరమని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.రెవిన్యూ వ్యవస్థను పునరుజ్జీవింపజేయడానికి జీపీఓలు మరియు సర్వేయర్లు అంకిత భావంతో,ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి, గ్రామీణ రెవిన్యూ వ్యవస్థకు వారు మూలస్తంభమని కలెక్టర్ స్పష్టం చేశారు.అంతకుముందు అదనపు కలెక్టర్ పి అమరేందర్ గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్లు విధులు నిర్వహణ, రెవిన్యూ పరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా సర్వేయర్ నాగేందర్, జిల్లా పరిధిలోని రెవెన్యూ గ్రామాల గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో చెక్కు అందజేత...

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ



**వెల్దండ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 24:** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయతీ తునికిబండ తండాకు చెందిన వడ్యావత్ రాములు నాయక్ లక్ష్మా కు క్రింద మంజూరు అయినా 24వేల రూపాయల చెక్కును బుధవారం ఉదయం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ బాధితునికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుద్దటి లక్ష్మారెడ్డి, వరికుప్పల ఆంజనేయులు, నెంట శ్రీను, సేవ్య నాయక్, ప్రవీణ్ నాయక్, రవినాయక్, బాలునాయక్, రమేష్ నాయక్, హర్యానాయక్, దేవ్ సింగ్, కేశ్యానాయక్, కాటిక రాములు, బాలయ్య, మాద్గుల వెంకటయ్య, శివ ధనుసు, హరిలాల్ నాయక్, తిరుపతినాయక్, సుధాకర్, వెంకటేష్, అనిల్ కుమార్, అజార్, విజయ్, జగన్, శివ, ప్రకాష్, ప్రశాంత్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీగా ఎన్. వెంకటేశ్వర్లు



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 24ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా 1995 బ్యాచ్ కి చెందిన ఎన్. వెంకటేశ్వర్లు జిల్లా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సమక్షంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన చల్ గల్ విద్యార్థిని

**జగిత్యాల :** నిజామాబాద్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు చల్ గల్ జడ్పీ హైస్కూల్ విద్యార్థిని శిరిన్ మిత్ర ఎంపికైందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతాదేవి తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటన లో ఈ నెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ సబ్ జూనియర్ పోటీలు జరుగనున్నాయని పేర్కొన్నారు.

# జనసేన పార్టీ బలోపేతం దిశ గా యువత

మక్తల్ జనసేన టీమ్
డాక్టర్ మణికంఠ గౌడ్
నియోజకవర్గ ఇంచార్జ్

**నర్వ సెప్టెంబర్ 24** ప్రజా జ్యోతి నారాయణ జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ జనసేన పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు పవన్ కళ్యాణ్ అభిమానులు ఆయన నాయకత్వం ఆయన నీతి నిజాయితీ ఆయన నాయకత్వ పటిమ దేశం పైన చూపిస్తున్న గౌరవం అన్ని మతాలను గౌరవిస్తూ హిందూమతాన్ని కాపాడుతూ సనాతన ధర్మ రక్షకుడు గా రెండు రాష్ట్రాల ప్రజలు బాగుండాలని అభివృద్ధి పథం లో నడవాలని తపన పడే వ్యక్తి కోసం జనసేన పార్టీలోకి సాయి కిరణ్ గౌడ్ చౌరవ తో స్వచందంగా పార్టీ లో చేరారు పార్టీ లో చేరినవారు నరసింహా నరేష్ రాము వెంకటేష్ భాస్కర్ ఎం రాము నర్సిములు చందు మహేష్ రాము డి మహేష్ తదితరులు పార్టీ కండువా వేసుకున్నారు, జనసేనపార్టీ మక్తల్ నియోజకవర్గం నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ యువత పెద్ద ఎత్తున మక్తల్ నియోజక వర్గం లో జనసేన పార్టీ లో చేరుతున్నారు ఎందుకంటే మా అభిమాని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆయన దేశం ప్రధాని మెచ్చిన నాయకుడు ఎంతో సేవాగుణం ఆపద లో ఉన్న వాళ్లను ఆదుకోవడం రాజకీయం అంటే డబ్బే కాదు డబ్బు లేకుండా రాజకీయం చేయొచ్చు అని చేసి చూయించిన వ్యక్తి యువతరాన్ని తనను నమ్ముకుని ఉన్నవాళ్లను గొప్ప నాయకులను తయారు చేయాలని గట్టి సంకల్పంతో ఉన్న వ్యక్తి సామాన్యుడు కూడా రాజకీయనాయకుడు అవ్వొచ్చు అని నిరూపించిన వ్యక్తి అలాంటి వ్యక్తి వెనకు ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నందుకు ఎంతో గర్వకారణం అని ఆయన అన్నాడు రానున్న రోజుల్లో తెలంగాణ ఇటు మక్తల్ నియోజకవర్గం లో కూడా జనసేనపార్టీ బలోపేతం అవుతుంది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో రామన్ గౌడ్ గౌడి బాల్రాజ్ రెడ్డి భీమేష్ భీమషేణ పరుశురాం ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

-పిఎల్ వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ
టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ




**దామరగిద్ద సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ టియుసిఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం దామరగిద్ద మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు టియుసిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ టియుసిఐ అనుబంధం జిల్లా ఉపాధ్యక్షులు బి. నరసింహ పిఎల్ వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 19000 లు వర్తింపజేయాలన్నారు. ఆపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సి అమలు చేయాలన్నారు. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వాటర్ మాన్ కారోబార్ డ్రైవర్ సిఫార్సులు బిల్ కలెక్టర్లు తదితరుల కార్మికుల తమ హోదాను తీసేసి మల్టీపర్పస్ కార్మికులుగా 2019 నుంచి గుర్తిస్తూ అందరికీ ఒకే విధంగా 8500/-రూపాయలు వేతనాలు ఇస్తూ చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని ప్రభుత్వా మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సుప్రీం కోర్టు హైకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. పిఆర్సి కమిషన్ సూచించిన విధంగా కనీస వేతనం 19,000 లు బేసిక్ వేతనాలుగా నిర్ణయించి వీటిపై 30 శాతం పిఆర్సి అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి అమలు చేసే వివిధ డిపార్ట్మెంట్ లింకు జీవోలు జారీ చేస్తుంది కానీ గ్రామపంచాయతీ కార్మికులకు పిఆర్సి అమలు చేస్తున్నట్టు నేటికి ప్రకటించలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ జీవో60 ప్రకారం అయిన ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్మికులు వివిధ కేటగిరీలో విభజించి కొత్త వేతనాలు అమలు చేయాలన్నారు. కేటగిరి 1 ప్రకారం 15,600 కేటగిరి 2 ప్రకారం 19,500 కేటగిరి 3 ప్రకారం 22,760 రూపాయలు చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పనిచేస్తూ చనిపోతే ఆ కుటుంబాలకు గ్రట్యుటీగాని ఇన్సూరెన్స్ కానీ అమలు కావడం లేదన్నారు. గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులకు తక్షణమే ఇన్సూరెన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల కోసం కార్మికులు ఉద్యమించాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీఓ సాయిలక్ష్మికి అందించారు. ఈ కార్యక్రమంలో పిఎల్ వై జిల్లా నాయకులు మహేశ్ రాజు గ్రామపంచాయతీ కార్మికులు రఫీ యల్లప్ప థామస్ రవి బాలప్ప హనుమంతు రవి అనిల్ వెంకటేష్ వెంకటప్ప రాజు వెంకటయ్య బాలప్ప రాములు మొగులయ్య లక్ష్మప్ప పెంటప్ప తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ సంక్షేమానికి 150 కోట్లు కేటాయించాలి.

ఆవాస్ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం.



**కొల్లాపూర్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి.**ఆవాస్ కార్యాలయంలో ఎండి సలీం మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి 150 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముస్లిం మైనార్టీ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ఒకటి ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన రెండోది రేవంతన్న సహారా రెండు కొత్త పథకాలు ప్రారంభించడం జరిగింది. ఈ పథకాలకు వితంతు మహిళలు విడాకులు తీసుకున్న మహిళలు ఫకీరులు దూదేకులను అర్హులైన మహిళలు ఆన్లైన్ చేసుకోవాలని కోరుతున్నాను అలాగే ముస్లిం మైనార్టీ పురుషులు పకీర్లు దూదేకుల వర్గాలకు బైకుల కోసం లక్ష ఇవ్వడం సరైనది కాదు, ఈ రోజుల్లో బైకులు లేకుండా ఎవరు ఉండరు ఇది ప్రభుత్వం ఆలోచన చేయాలి ఇదే లక్షణం నేరుగా అందిస్తే వాళ్లు చేసుకునే వ్యాపారాన్ని ఇంకా అభివృద్ధి చేసుకోగలుగుతారని ఆయన కోరారు. గతంలో రాజు యువ వికాస పథకం లాగా నీరుగాచకుండా పకడ్బందీగా ప్రణాళికతో అమలు చేసి ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలని ఆయన కోరారు.

## ఖైదీలకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

-జైలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
-న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ నసీమ్ సుల్తానా






**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 24**(ప్రజా జ్యోతి రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరీ నసీమ్ సుల్తానా బుధవారం గారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సబ్ జైలు ను సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడి వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేనివారికి మా సంస్థ తరపున ప్రభుత్వ న్యాయవాదిని ఉచితంగా నియమిస్తామని అన్నారు. వంటశాలను,ఆహార పదార్థాలను, వంటసరుకులను పరిశీలించి మెనూ ప్రకారం ఖైదీలకు ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు.తదనంతరం పరిసరాలను పరిశీలించి జైలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జైల్ సూపర్ఇండెంట్ గుణశేఖర నాయుడు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య,జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు ఇంటి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం జడ్చర్ల మండలం మల్లెబోయిన పల్లి, మాచారం గ్రామంలలో గల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రగతిని పరిశీలించారు. మల్లెబోయిన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 70 ఇండ్లు మంజూరు అయి వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ గృహ లబ్దిదారుల తో మాట్లాడారు. లబ్దిదారురాలు యాదమ్మ తో మాట్లాడుతూ ఎన్ని చదరపు అడుగులలో ఇంటి నిర్మాణం చేసుకున్నారు? కలెక్టర్ అడిగారు 446 చదరపు అడుగులలో నిర్మాణం చేసుకుంటున్నట్లు లబ్దిదారురాలు తెలిపారు. ఇల్లు కట్టడానికి దశలవారీగా డబ్బులు వచ్చాయా? అని కలెక్టర్ అడిగగా రెండు సార్లు వచ్చినట్లు తెలిపారు. ఇల్లు మొత్తం పూర్తి కావడానికి ఎంత ఖర్చు అవుతుందని అని అడగగా12 లక్షలు అవుతుందని ఆమె కలెక్టర్ కు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చిన లబ్దిదారులు ప్రభుత్వం సూచించిన డిజైన్ ప్రకారం నిర్మించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఇసుక ఉచితంగా సరఫరా చేస్తుందని తెలిపారు. తొందరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇంటి నిర్మాణం దశల ఆధారంగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుంది అని తెలిపారు. యాదమ్మ ఇంటిని పరిశీలించి, అక్కడినుండి లబ్దిదారు అంజమ్మ ఇంటి దగ్గరికి వెళ్ళింది. ఇప్పటివరకు మాకు బేస్మెంట్ కంప్లీట్ అయింది డబ్బులు రాలేదు అని కలెక్టర్ కు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, గృహ నిర్మాణ శాఖ ఆధికారులు పరిశీలించాలని తెలిపారు. అనంతరం అలివేలమ్మ ఇంటి దగ్గరికి చేరుకుని స్లాబ్ వరకు పూర్తిగా అయినా ఇంటి నిర్మాణం ను కలెక్టర్ పరిశీలించారు. బిల్లులు వచ్చాయా? అని అడిగారు ఇప్పటివరకు రెండు బిల్లులు పడ్డాయి, మూడవ బిల్లు రాలేదు అని ఆమె కలెక్టర్ కు తెలిపారు. ఇల్లు ఎవరు కడుతున్నారు ఏ మేస్త్రి కడుతున్నారు అని కలెక్టర్ అడిగారు. నా ఇల్లు నేనే కట్టుకుంటున్నా అని లబ్దిదారురాలు చెప్పారు. అనంతరం మాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేశారు? ఇప్పటివరకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం చేశారు? అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రారంభం కానీ ఇండ్లను త్వరగా ప్రారంభించేలా చూడాలని ఆదేశించారు. లబ్దిదారుల అకౌంట్లో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

-పిఎల్ వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ నరసింహ




**దామరగిద్ద సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ టియుసిఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం దామరగిద్ద మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు టియుసిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ టియుసిఐ అనుబంధం జిల్లా ఉపాధ్యక్షులు బి. నరసింహ పిఎల్ వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 19000 లు వర్తింపజేయాలన్నారు. ఆపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సి అమలు చేయాలన్నారు. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వాటర్ మాన్ కారోబార్ డ్రైవర్ సిఫార్సులు బిల్ కలెక్టర్లు తదితరుల కార్మికుల తమ హెూదాను తీసేసి మల్టీపర్పస్ కార్మికులుగా 2019 నుంచి గుర్తిస్తూ అందరికీ ఒకే విధంగా 8500/-రూపాయలు వేతనాలు ఇస్తూ చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని ప్రభుత్వా మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సుప్రీం కోర్టు హైకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. పిఆర్సి కమిషన్ సూచించిన విధంగా కనీస వేతనం 19,000 లు బేసిక్ వేతనాలుగా నిర్ణయించి వీటిపై 30 శాతం పిఆర్సి అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి అమలు చేసే వివిధ డిపార్ట్మెంట్ లింకు జీవోలు జారీ చేస్తుంది కానీ గ్రామపంచాయతీ కార్మికులకు పిఆర్సి అమలు చేస్తున్నట్టు నేటికి ప్రకటించలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ జీవో60 ప్రకారం అయిన ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్మికులు వివిధ కేటగిరీలో విభజించి కొత్త వేతనాలు అమలు చేయాలన్నారు. కేటగిరి 1 ప్రకారం 15,600 కేటగిరి 2 ప్రకారం 19,500 కేటగిరి 3 ప్రకారం 22,760 రూపాయలు చెల్లించాలన్నారు. గ్రామ పంచాయతీలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పనిచేస్తూ చనిపోతే ఆ కుటుంబాలకు గ్రట్యుటీగాని ఇన్సూరెన్స్ కానీ అమలు కావడం లేదన్నారు. గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులకు తక్షణమే ఇన్సూరెన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల కోసం కార్మికులు ఉద్యమించాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీఓ సాయిలక్ష్మికి అందించారు. ఈ కార్యక్రమంలో పిఎల్ వై జిల్లా నాయకులు మహేశ్ రాజు గ్రామపంచాయతీ కార్మికులు రఫీ యల్లప్ప థామస్ రవి బాలప్ప హనుమంతు రవి అనిల్ వెంకటేష్ వెంకటప్ప రాజు వెంకటయ్య బాలప్ప రాములు మొగులయ్య లక్ష్మప్ప పెంటప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి కుంభం శివకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు

- మొగుల్ మడక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దామరగిద్ద సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలం మొగల్ మడక గ్రామంలో బసన్న కట్ట కాలనీలో తాగునీటీ సమస్య ను గురించి ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివ కుమార్ రెడ్డి దృష్టికి గత ఐదు రోజుల కిందట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుకొని వెళ్లగా గ్రామంలో తాగునీటి సమస్య గురించి తెలుపగా బోరు షంక్షన్ చేసి బోరు వేయగా బుధవారం బోరు మోటర్ దించి మొగుల్ మడక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటర్ స్టార్ట్ చేసి కాలనీ వాసులకు తాగునీటీ సమస్య దాహం తీర్చారు. అనంతరం గ్రామ ప్రజలు కాలనీ వాసులు ఆనందంతో ఎమ్మెల్యేకు చిట్టెం పర్ణిక రెడ్డి శివకుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ సాధనే ఏకైక లక్ష్యం

రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి




**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పాత పెన్షన్ విధానమే తమ యూనియన్ ఏకైక లక్ష్యమని రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లో టీ జీ సి పి ఎస్ ఇ యు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్, సర్వే డిపార్ట్మెంట్, డి ర్ డి ఓ డిపార్ట్మెంట్ , పరిశ్రమల శాఖ, మిషన్ భగీరథ ఆఫీస్, మహిళా శిశు సంక్షేమ శాఖ లోని సి పి ఎస్ ఉద్యోగుల కు సి పి ఎస్ సమస్యలపై అవగాహనను కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి మాట్లాడుతూ రిటైర్డ్ సి పి ఎస్ ఉద్యోగులకు కొందరికి కేవలం 500 పెన్షన్ రావడం బాధ కరం అన్నారు. చనిపోయిన సి పి ఎస్ ఉద్యోగుల కుటుంబాలు చాలా దీన స్థితిలో ఉన్నాయని అన్నారు.గత ప్రభుత్వాలు సి పి ఎస్ ను రద్దు చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వలేదని , కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎజెండాలో సి పి ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్దరిస్తామని చెప్పారని,దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఇప్పటికే సి పి ఎస్ రద్దు అయిందని అన్నారు. ఈ ప్రభుత్వం పాత పెన్షన్ ను పునరుదరిస్తాయని పూర్తి నమ్మకం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సందీప్ పులి జ్వాల, గద్వాల జిల్లా నాయకులు పచ్చిపాల సుదర్శన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి నరసింహ

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని నారాయణపేట మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా అనంతరం సుదర్శన్ గారికి వివిధ డిమాండ్ లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ అనుబంధం) జిల్లా ఉపాధ్యక్షులు బి. నరసింహ, మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి అన్నారు గ్రామపంచాయతీ వర్కర్స్ కు కనీస వేతనం 19000 లు వర్తింపజేయాలి ఆపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సి అమలు చేయాలన్నారు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వాటర్ మాన్ కారోబార్ డ్రైవర్ సిఫార్సులు బిల్ కలెక్టర్లు తదితరుల వర్కర్స్ తమ హోదాను తీసేసి మల్టీపర్పస్ వర్కర్లుగా 2019 నుంచి గుర్తిస్తూ అందరికీ ఒకే విధంగా రూపాయలు 8500 వేతనాలు ఇస్తూ చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని ప్రభుత మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు సుప్రీం కోర్టు హైకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు పిఆర్సి కమిషన్ సూచించిన ఈ విధంగా కనీస వేతనం 19,000 లు బేసిక్ వేతనాలు గా నిర్ణయించి వీటిపై 30 శాతం పిఆర్సి అమలు చేయాలి రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి అమలు చేసీ వివిధ డిపార్ట్మెంట్ లింకు జీవోలు




జారీ చేస్తుంది కానీ గ్రామపంచాయతీ వర్కర్స్ కు పిఆర్సి అమలు చేస్తున్నట్టు నేటికి ప్రకటించలేదు రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ జీవో 60 ప్రకారం అయినా ప్రస్తుతం గ్రామపంచాయతీ వర్కర్స్ వివిధ కేటగిరీలో విభజించి కొత్త వేతనాలు అమలు చేయాలి కేటగిరి 1 ప్రకారం 15600, కేటగిరి 2 ప్రకారం 19500, కేటగిరి 3 ప్రకారం 22760, రూపాయలు చెల్లించాలన్నారు గ్రామపంచాయతీ లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు పనిచేస్తూ చనిపోతే ఆ కుటుంబాలకు గ్రట్యుటీగాని ఇన్సూరెన్స్ కానీ అమలు కావడం లేదు తక్షణమే ఇన్సూరెన్స్ అమలు చేయాలి కార్మిక హక్కుల కోసం కార్మికులు ఉద్యమించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులురాజు, వెంకటయ్య, కృష్ణయ్య, భీమ్ శప్ప, అశోక్, సాయిబాబా, మల్లేష్, గోపాల్ నాయక్, సిద్ది లక్ష్మి, లక్ష్మమ్మ, కథలప్ప, మహేష్, శంకర్, బాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

## మీ భూమిని మీకు తెలువకుండా ఇతరుల పేరు మీదికి మారుస్తే చట్ట పరంగా లీగల్ ప్రకారంగా అధికారులను శిక్షించే చట్టం ఉన్నది.

బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు కారింగి బ్రహ్మయ్య.

**కొల్లాపూర్ సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి)** విల్లేజ్ రెవిన్యూ ఆఫీసర్, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ మండల సర్వేయర్, తహసిల్దార్ సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు.తప్పుచేసిన ప్రతి ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చు. పెంట్లవెల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రింట్ మీడియా సమక్షంలో ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పోడు భూముల పైన జూన్ మూడవ తేదీన ప్రకటన చేశారు. ఒక్క రైతుకు కూడా ఇంతవరకు పాసుబుక్కులు రాలేదని రైతులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు.రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు విషయంలో ఒక్కరి భూమి మరొక్కరి 1బి ఆడంగల్ మంజూరు చేస్తే ఆడంగల్ మరియు 1బి కరెక్షన్ కోసం రైతులు చట్టం కింద రెవిన్యూ డివిజనల్ అధికారి దగ్గర అప్పీల్ గాని, జాయింట్ కలెక్టర్ దగ్గరకు గాని అప్పీల్ వెళ్ళవలసిన అవసరం లేదు. సంబంధిత తహసిల్దార్ గారికి అర్జీ పెట్టుకోవాలి (మీ భూమి పత్రాలు చూపించి ఆ అర్జీకి జిరాక్స్ జతపరచాలి) మీతో విచారణ చేయకుండా మీ భూమిని ఇతరులకు ఆన్లైన్ నందు 1బి, ఆడంగల్, పట్టాదారు పసుపుస్తకం మంజూరు చేసినందుకు గాను విల్లేజ్ రెవిన్యూ ఆఫీసర్, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, తహసిల్దార్ సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు. వీరి మీద చర్యలు తీసుకోమని పై అధికారులకు రైతులు ఫిర్యాదు చేయవచ్చు పై అధికారులు చర్యలు తీసుకొనకపోతే. స్థానికంగా ఉండే కోర్టులో



ఆపిల్ చేసుకోవచ్చు రైతులు. తదుపరి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు క్రిమిల్ అప్పీల్ నెం 1837/2019 కింద శిక్షకు అర్హులు.తప్పుచేసిన ప్రతి ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చు. చట్టాలు సుప్రీంకోర్టు తీర్పులు రైతుల పక్షాన ఉన్నది. భూమికి సంబంధించిన పై అధికారుల అనుమతి అవసరం ఈ తీర్పు ప్రతి ప్రభుత్వ అధికారికి వర్తిస్తుంది.మీ భూమి ఇతరుల పేరు మీదికి మారిందని.ఎ ఒక్కరు టెంక్షన్ పడకూడదనే. భారత రాష్ట్ర సమితి పార్టీ రైతులకు అండగా ఉంది అని మాట్లాడారు, భూ సమస్యలో ఉన్న రైతులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము ఆదుకొని రైతులకు పట్టాలు ఇవ్వాలి అని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## రైతులు ఆందోళన పడొద్దు

– అవసరమైన మేరకు యూరియా సరఫరా అవుతుంది

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రైతులు ఆందోళన పడొద్దు, అవసరమైన మేరకు యూరియా సరఫరా అవుతుందని అదేవిధంగా ఎప్పటికప్పుడు జిల్లాకు వచ్చిన యూరియా స్టాక్ ను అన్ని మండలాలకు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం జడ్చర్ల రైల్వేస్టేషన్ గూడ్స్ గోడౌన్ కు వచ్చిన యూరియా రేక్ లను కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లు పరిశీలించారు. జిల్లాకు 529 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, రైతులకు ఇబ్బంది లేకుండా డీలర్ ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. మంగళవారం వచ్చిన 786 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలో అన్ని మండలాలలో పంపిణీ చేసినట్లు, రెండు రోజులుగా 1315 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు ఇంకా 1500 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లా కు 4,5 రోజుల్లో రానుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని,స్టాక్ వచ్చిన విధంగా ఎప్పటి కప్పుడు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## జీతాలు చెల్లించాలంటూ ఎమ్మెల్యేకు వినతి పత్రం



**అచ్చంపేట సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి )** ఆశ్రమ పాఠశాలలో డైలీ వేస్ వర్కర్లగా విధులు నిర్వహిస్తున్న పలు సమస్యలపై సిపిఎం మండల కార్యదర్శి వర్షం సైదులు ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్ మల్లేష్, సిపిఎం మండల కార్యదర్శి మాట్లాడుతూ గత 13 రోజులుగా ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వాయిస్ వర్కర్లు ఏడు నెలల జీతం చెల్లించాలని టైం స్కేల్ జీతాలు అమలు చేయాలని తమను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, పది డిమాండ్లతో సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి పట్టదా అని విమర్శించారు. సమస్యపై దృష్టి సారించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. డిమాండ్లు నెరవేరకపోతే అన్ని సంఘాలతో కలుపుకొని పెద్ద ఎత్తున ప్రభుత్వంపై ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండి సయ్యద్, వర్కర్లు పద్మ ఎల్లమ్మ బాలమణి, గౌరమ్మ, నీలమ్మ రాజు, ఓం ప్రకాష్ నరసింహ సుధాకర్ శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆదివరాహవతారంలో భక్తులకు దర్శనం

-మండప వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 60వ సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలలో 3వ రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆదివరాహవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి ఆలయ అర్చకులు తెల్లవారుజామున పంచామృతాభిషేకం తులసి అర్చన నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకునేందుకు భక్తులు తెల్లవారుజామున నుండి ఆలయానికి పోటెత్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మండపవాహనంపై ఆలయం చుట్టూ గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య ఊరేగించారు. స్వామి వారి ఊరేగింపు సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక మహా మంగళహారతి ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్న పూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు



**కల్వకుర్తి, సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి ) :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం మూడోవ రోజు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మ వారు అన్న పూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 5 గంటల నుంచి సుప్రభాతం, అభిషేకాలు,వేద పారాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, దంపతలచే సామూహిక కుంకుమార్చన, దేవతలకు నైవేద్యం సమర్పించాదం, చేయుత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం లో 50 మంది రక్త దానం చేశారు. అలాగే జేఎస్ డాన్స్ అకాడమీ చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పెద్ద మంగళహారతి, భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండె రవి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల దాతల సహకారంతో ఘనంగా ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కల్వ మనోహర్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండల రేవంత్,డి నితిన్, కోశాధికార్లు సంబు తరుణ్,పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, కల్వ రమేష్, ప్రవీణ్, వర్కాల భాస్కర్ రెడ్డి,ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. సాయంత్రం నాదస్వర విన్యాసం, కోలాటాలు, దాండియా తోపాటు మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు ఉంటాయి అని దేవాలయం చైర్మన్ జూలురి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండె రవి కమిటీ సభ్యులు తెలిపారు.

# రైతు సమస్యలపై బీ ఆర్ఎస్ పార్టీ ధర్నా




**(సెప్టెంబర్ /24/2025 ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు,రైతుబీమా రైతులకు యూరియా,అందించడంలో పూర్తిగా విఫలమైన సందర్భంగా అట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేడు నారాయణపేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని టైరోడ్ కూడలిలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు వ్యతిరేకంగా నడుచుకున్న ప్రతి ప్రభుత్వం కూలిపోయిందని,బిఆర్ఎస్ హయంలో మాత్రమే రైతులకు అనుకూలంగా యూరియా లభించిందని ఈ రైతు వ్యతిరేక ప్రభుత్వం కూలిపోయే రోజు అతి దగ్గరలోనే ఉందని పేర్కొన్నారు.ఈ ధర్నా ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి హాజరై రైతులకు సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి,మగానూర్ మండలం అధ్యక్షులు ఎల్లారెడ్డి, కృష్ణ మండలం నాయకులు శివ పాటిల్,పెద్ద అశోక్ గౌడ్,మాజీ సర్పంచ్ శివప్ప,మాజీ సర్పంచ్ రామకృష్ణ,మాజీ సర్పంచ్ అమ్రేష్, శంకరప్ప,సురేష్, ఉమ్మడి కృష్ణ మాగనూర్ మండలాల రైతులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## తెలకపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్




**నాగర్ కర్నూల్: సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి** నాగర్ కర్నూలు జిల్లాపరిధిలోని తెలకపల్లి పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ ఈఘునాథ్ తనిఖీ చేసారు. ఈ తనఖీలో రికార్డులను పరిశీలించి సిడి ఫైల్స్,వివిధ రికార్డ్స్ సక్రమంగాఉన్నాయని ఎస్.ఐ ని ప్రశంసించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లుగా తమ గ్రామాలలో అందుబాటులో ఉండాలని, ఎలాంటి విషయాలున్నా,మీ ఎస్.ఐ కి తెలియజేయాలని తెలకపల్లి పోలీస్ అధికారులకు దిశా నిర్దేశాలు చేసారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రుల్లో మూడవ రోజు అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనం...



**వెల్దండ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిక్కుమాండ్ల శ్రీనివాస్ తేజస్విని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళల చేత కుంకుమార్చన గావించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ నాయకుడు జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, ఆర్యవైశ్య సంఘము నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ పూజా కార్యక్రమం నిర్వహించిన బిక్కుమాండ్ల శ్రీనివాస్ తేజస్విని దంపతులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యువజన అధ్యక్షుడు జంగిలి యాదగిరి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కురుమిద్ద యాదగిరి, దేవేందర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆంజనేయులు, పూరి వజ్ర లింగం, మిర్యాల రాజయ్య, పూరి రమేష్, కూన పాండు అరవింద్, పూరి ఎర్ర వజ్ర లింగం, కిరణ్, రాజు, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి పోలాది సంతోష్, కోశాధికారి సైదులు, జూలూరి బాలస్వామి, పసుపుల రాఘవేందర్, ఉప్పు శ్రీనివాస్ కృష్ణ, శ్రీకాంత్ లతో పాటు ఆర్యవైశ్య మహిళలు, భక్తులు జ్యోతి, మానస, లక్ష్మి, నాగలక్ష్మి , భాగ్య లక్ష్మి , సరిత , సంధ్య, శ్రీదేవి, సువర్ణ, పుల్లమ్మ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో "అక్షర జ్యోతి" పత్రిక ఆవిష్కరణ

-జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుల్ల భద్రయ్య
-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి రాములు
-కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి పటేల్




**చిన్నంబావి మండలం సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్జీవో)సభ్యులు హైదరాబాదులోని బీసీ సాధికారిక భవనంలోని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో "అక్షర జ్యోతి పత్రిక" ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండలం నుంచి సభ్యులం పాల్గొనడం జరిగింది. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సామాజిక వార్తలు అందించడమే లక్ష్యంగా "అక్షర జ్యోతి పత్రిక " వెలసినది అని అన్నారు. సమ సమాజం స్థాపనలో భాగస్వాములు కాబోతున్న "అక్షర జ్యోతి పత్రిక "కు ముఖ్య అతిథులుగా వచ్చిన వారందరూ శుభాభివందనములు తెలియజేశారు. నిజాన్ని నిర్భయంగా రాయడమే "అక్షర జ్యోతి పత్రిక" లక్ష్యం అని అన్నారు. ఈ యొక్క అక్షర జ్యోతి పత్రిక ఆవిష్కరణలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాతీయ మానవ హక్కుల కమిటీ వివిధ రాష్ట్రల అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగుల భద్రయ్య, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి రాములు, కర్ణాటక రాష్ట్రా అధ్యక్షులు ప్రకాశ్ రెడ్డి పటేల్, రాష్ట్ర పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్, అఖిలభారత జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు పోలిశెట్టి విశ్వనాథం రెడ్డి, హైకోర్టు మాజీ హోంశాఖ ఏజీపీ గౌతమ్ కుమార్, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ శివ వీరారెడ్డి, తెలంగాణ జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, బొమ్మిదాల మురళి, మాంచాలక్క, వివిధ జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, మేధావులు, జర్నలిస్టులు, మాజీ ఐఏఎస్, ఐపీఎస్, అధికారులు, న్యాయవాదులు, జాతీయ ప్రతినిధులు, జిల్లా ప్రతినిధులు, తాలూకా ప్రతినిధులు, అందులో భాగంగానే నాగర్ కర్నూల్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి జిల్లా అధ్యక్షులు చారకొండ బాబు, వనపర్తి జిల్లా, చిన్నంబావి మండలం నాయకులు దేగ శేఖర్ యాదవ్, కోళ్ల అంజి, తగరం ఉగ్ర నరసింహ పాల్గొన్నారు. అక్షర జ్యోతి పత్రిక ఆవిష్కరణ వచ్చిన ఎన్ ఎచ్ ఆర్ సి కుటుంబ సభ్యులకు, మేధావులకు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ విజయవంతం...

సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి...




**వెల్దండ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 24:** ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెల్దండ మండలం పలుగు తండా గ్రామపంచాయతీలో 250 మంది గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, నిపుణులైన వైద్యుల బృందంతో వారి రిపోర్ట్ ప్రకారం ఆరోగ్య పరిరక్షణకు తగు సలహాలు, సూచనలతో పాటు, అందరికి కూడా సుంకిరెడ్డి గారు సమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంలో ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి ఉచిత ఆరోగ్య సేవలు చేరే వరకు ఈ మెడికల్ క్యాంపులు కొనసాగుతాయని, ప్రజల అభివృద్ధి, ఆరోగ్య రక్షణ కోసం ఐక్యత ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, మారు మూల గ్రామాల ప్రజలకు కూడా ప్రాథమిక ఆరోగ్య సేవలను అందిస్తూ, అందరికి వైద్య పరీక్షల నిర్వహణతో వారికి ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యవంతమైన కల్వకుర్తి గా చూడడం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం పై గ్రామస్థులు స్పందిస్తూ, ఇప్పటివరకు ఇంత పెద్ద ఎత్తున ఆరోగ్య పరీక్షలు ఎవరు కూడా నిర్వహించలేదని, ఇప్పుడు తండాలో ఇలాంటి మెడికల్ క్యాంప్ రావడం హర్షదాయకమన్నారు. తండా ప్రజల ఆరోగ్యం పరిరక్షణకు ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సాయం ఎప్పటికీ గుర్తుంచుకుంటామని, తండా అభివృద్ధికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఎల్లపుడు తోడుగా ఉన్నారని, గతంలో పలుగు తండా అభివృద్ధికి పెద్ద ఎత్తున సి.సి రోడ్ల నిర్మాణం కూడా చేశారని ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శంకర్ కొండ తండా మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ ఉప సర్పంచ్ రవీందర్, సీనియర్ నాయకులు రమేష్ నాయక్, గేమ్య, బిచ్య నాయక్, రాజు, జీవుల, హర్యా, భాస్కర్, రఘు, సాయి, నరసింహ, గోప్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సాయం



**పెబ్బేర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి న్యాయవాది,కాంగ్రెస్ నాయకుడు కావలి గోవింద్ ఆర్థిక సాయం అందించారు. పెబ్బేరు మండల పరిధి శాగాపురం(వై)గ్రామానికి చెందిన తప్పట్ల రాముడు గత15 రోజుల క్రితం పక్షవాతం వచ్చి అనారోగ్యంతో బాధపడుతున్నాడు, గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు కావలి గోవింద్ దృష్టికి తీసుకరాగా కావాలితీసుకరాగా కావలి గోవింద్ న్యాయవాది, కాంగ్రెస్ నాయకుడు అతనికి 5వేల రూపాయల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సౌత్ జోన్ అథ్లెటిక్స్ పోటీలకు స్వాములు ఎంపిక

-తెలంగాణ
రాష్ట్ర అథ్లెటిక్ టీమ్ నుండి మేనేజర్ గా
డాక్టర్ సోలపోగుల స్వాములు ఎంపిక



**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 24:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరగబోయే 36వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ కు,రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ టీమ్ నుండి మేనేజర్ గా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం బుక్కపురం గ్రామానికి చెందిన డాక్టర్ సోలో పోగుల స్వాములు ఈయన్న రంగారెడ్డి జిల్లా బాటసింగారంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా డాక్టర్ సోలపోగుల స్వాములు పనిచేస్తున్నారు. గుంటూరు జిల్లాలో జరగబోయే అథ్లెటిక్స్ పోటీలకు మేనేజర్ గా ఎంపిక కావడం పట్ల క్రీడాభిమానుల తోపాటు స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు,తల్లిదండ్రులు బంధువులు ,స్నేహితులు బొల్లెద్దుల ఈదన్న, జమ్మన్న, దేవన్న, వెంకటన్న, బుడ్డన్న,కృష్ణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## రాఘవేంద్ర కాలనీలో శరన్నవరాత్రుల ప్రత్యేక పూజలు

-కోలాటాలతో మహిళల బతుకమ్మ పాటలు





**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని టెలిఫోన్ ఎక్స్చేంజ్ పక్కన గల రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 2 లో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా 3వ, రోజు బుధవారం అమ్మవారి ప్రత్యేక అలంకరణ తో వేదమూర్తులైన బ్రాహ్మణులచే పూజలతో శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛ రణాలతో వైభవంగా నిర్వహించారు. శ్రీ అన్నపూర్ణ దేవిగా కాలనీ మహిళలు ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించగా, పూజారి శ్రీనివాస్ శర్మ శాస్త్రోక్తంగా వేదమంత్రాల మధ్య వావిరాల లక్ష్మయ్య రేవమ్మ దంపతులు, రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1లో శివశక్తి యువత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పణ చేసిన అనంతరం భక్తులకు ఆశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కాలనీ మహిళలు సామూహికంగా కుంకుమార్చన నిర్వహించి బతకమ్మ ఆటలు, పాటలు,సంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, పాలమూరు శివ,సాయి తేజ, శ్యామల, శారద, సువర్ణ, రాధికగౌడ్, నాగమణి, యాదమ్మ, ఇందిరమ్మ,కందికొండ గీత,ఎల్ వేణు గౌడ్,ఉదయ్ కిరణ్, శ్రీనివాసులు, చిన్నయ్య, భక్తులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మత్స్య రవాణా,కేంద్రం,మహిళ పెట్రోల్ బంక్ స్థలలాని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు

పెబ్బేర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి ): బుధవారం పెబ్బేరు మండలం (వై) శాగాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబరు 163, 162, 143 లో గల పది ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని తహసిల్దార్ మురళి చూపించారు. అంతర్జాతీయ స్థాయిలో చేపల రవాణా, హెూల్ సేల్ మార్కెట్ యూనిట్ ను వనపర్తి జిల్లాకు మంజూరు కాగా అందుకు అవసరమైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్ బంకు ఏర్పాటు కొరకు పెబ్బేరు మండలం తోమాల పల్లి శివారులో జాతీయ రహదారి పక్కన స్థలం పరిశీలించారు. సర్వే నెంబర్ 104 లో ఖాళీగా ఉన్న 30 గుంటల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లాభదాయకంగా ఉండే విధంగా అన్ని రకాలుగా అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పెబ్బేరు మున్సిపాలిటీలో మల్లికార్జున ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలించిన కలెక్టర్ రైతులకు అవసరమైన యూరియాను పారదర్శకంగా అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెబ్బేరు మున్సిపాలిటీలో మల్లికార్జున ఫర్టిలైజర్ షాపు ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపుకు ఇప్పటి వరకు వచ్చిన యూరియా ఎంత రైతులకు అమ్మిన వివరాలను



రిజిస్టరు ద్వారా పరిశీలించారు. డి. ఎ.పి, పొటాషియం,ఇతర ఎరువుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. యూరియా అవసరం ఉన్న రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు వ్యవసాయ అధికారులు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. పెబ్బేరు,శ్రీరంగాపూర్ లో ఎరువుల అవసరాల పై వివరాలు తెలుసుకున్నారు. పెబ్బేరు తహసిల్దార్ మురళి,ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# క్రమశిక్షణతో పోలీస్ సేవలు ప్రజలకు అందించాలి

సైబర్ నేరాలపై పోలీస్ లు ప్రత్యేక దృష్టి పెట్టాలి

జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలి

జోగులాంబ జోన్ 7 తెలుగు సెక్స్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్

మహబూబ్‌నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 24. మహబూబ్ నగర్ జిల్లా జోగులాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ బుధవారం నాడు మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని మూసపేట పోలీస్ స్టేషన్ భూత్పూర్ సర్కిల్ ఆఫీస్ జడ్చర్ల టౌన్ పిఎస్ బాలానగర్ పోలీస్ స్టేషన్‌లను వార్షిక తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ లు క్రమశిక్షణతో సమయపాలనతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమకు కేటాయించిన గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని తక్షణమే స్పందించాలని అన్నారు.పోలీస్ స్టేషన్లలో రికార్డుల నిర్వహణ పరిశుభ్రత కేసుల దర్యాప్తు నాణ్యతపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.డయల్ 100 సేవలకు వేగంగా స్పందించి ప్రజలకు భద్రత నమ్మకం కల్పించాలి.రోడ్డు ప్రమాదాలు జరిగే స్పాట్‌లను గుర్తించి భద్రత చర్యలు చేపట్టాలి. జాతీయ రహదారి 44 పై ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రమాదాలు నివారించాలి. దొంగతనాల నివారణకు నిఘా వ్యవస్థను



బలపరచాలి పాత నేరస్తులపై కఠిన నిఘా పెట్టాలి. అక్రమ వ్యాపారాలు నేర కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.సైబర్ క్రైమ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వాటిపై సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందుతూ ప్రజలకు అవగాహన కల్పించాలి.సాంకేతికతపై పట్టు సాధించి విధులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి.డీఎస్పీ వెంకటేశ్వర్లు భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ. జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్. జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్. మూసపేట ఎస్ఐ వేణు. బాలానగర్ ఎస్ఐ లెనిన్ వారి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర కాలనీలో శరన్నవరాత్రుల ప్రత్యేక పూజలు

-కోలాటాలతో మహిళల బతుకమ్మ పాటలు

నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ పక్కన గల రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 2 లో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా 3వ,రోజు బుధవారం అమ్మవారి ప్రత్యేక అలంకరణ తో వేదమూర్తులైన బ్రాహ్మణులచే పూజలతో శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛరణాలతో వైభవంగా నిర్వహించారు. శ్రీ అన్నపూర్ణ దేవిగా కాలనీ మహిళలు ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించగా, పూజారి శ్రీనివాస్ శర్మ శాస్త్రోక్తంగా వేదమంత్రాల మధ్య వావిరాల లక్ష్మయ్య రేనమ్మ దంపతులు,రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1లో శివశక్తి యువత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



నిర్వహించారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పణ చేసిన అనంతరం భక్తులకు ఆశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.కాలనీ మహిళలు సామూహికంగా కుంకుమార్చన నిర్వహించి బతకమ్మ ఆటలు, పాటలు,సంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు,పాలమూరు శివ,సాయి తేజ, శ్యామల, శారద,సువర్ణ, రాధికగౌడ్, నాగమణి, యాదమ్మ, ఇందిరమ్మ, కందికొండ గీత,ఎల్ వేణు గౌడ్,ఉదయ్ కిరణ్, శ్రీనివాసులు, చిన్నయ్య, భక్తులు పాల్గొన్నారు.

## పుష్పలంకరణ వేడుకకు మాజీ సింగల్ విండో డైరెక్టర్ రఘుపతి రావు.



కొల్లాపూర్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి. కొల్లాపూర్ మండలం కుడికిళ్ల గ్రామానికి చెందిన పెద్దాపురం వెంకటేశ్వర్లు, శ్యామల, కుమార్తె మౌనిక పుష్పాలంకరణ వేడుకకు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు కుడికిళ్ల సింగిల్ విండో డైరెక్టర్ జూపల్లి రఘుపతి రావు హాజరై మౌనికను ఆశీర్వదించారు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను వైద్య,ఉపాధి, విద్య రంగాల్లో అభివృద్ధి చెంది ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు, కార్యక్రమంలో .కుడికిళ్ల సింగల్ విండో డైరెక్టర్ గౌరవ శ్రీ జూపల్లి రఘుపతి రావు తొ పాటు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, హరికృష్ణ, విజయ్, పెద్దాపురం శీను, శ్రీరామ్, రాజేష్, సైదులు, రాముడు,తదితరులు, పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.



కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

బి శివ వర్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు.

కొల్లాపూర్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి. కొల్లాపూర్ నియోజక వర్గం మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ ఆఫీస్ ముందు మున్సిపల్ కార్మికుల ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం వివిధ డిమాండ్లతో కూడినట్టి వినతి పత్రాన్ని స్థానిక కమిషనర్కు ఇవ్వడం జరిగింది,సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి శివ వర్మ మాట్లాడుతూ. కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలి ఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలి మూడు నెలల నుండి సభ్యులు నూనెలు పనిముట్లు ఏవి ఇవ్వకపోవడం వల్ల కార్మికులు ఇబ్బంది పడతా ఉన్నారు, కాబట్టి తక్షణమే అధికారులు పనిముట్లు సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో. మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బి శేఖర్ జే వెంకటరమణ ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం నాయకులు రాము రమేష్ బాలస్వామి వెంకటస్వామి రామస్వామి చంద్రకళ చెన్నమ్మ లక్ష్మి రఘు వెంకటేష్ కురుమయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల కమిటీ ఎన్నిక..



వెల్దండ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 24: వెల్దండ బిజెపి నూతన కమిటీని సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జంగయ్య యాదవ్, జిల్లా ఫోక్ పర్సన్ గుద్దేటి రామస్వామి, మండల అధ్యక్షులు కురుమిద్దె యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం నాడు ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీలో, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కంఠం రవికుమార్, మట్ట విష్ణు గౌడ్, మండల ఉపాధ్యక్షులు పబ్బు లక్ష్మి, కంఠం శివప్రసాద్, గంగోజి రాజాచారి, జి పెద్దయ్య గౌడ్, మండల కార్యదర్శి అరుణ్, లక్ష్మి, జంగయ్య గౌడ్, శారదమ్మ, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, మండల సభ్యులు పర్వతాలు యాదవ్, జి చెన్నయ్య, సిహెచ్ కృష్ణ, డి రామ్ రెడ్డి, ప్రసాద్, మొగిలి యాదగిరి, ఉప్పలమున్ని కృష్ణ, బి బాలస్వామి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి కొండల్, పెద్దయ్య, దేవేందర్, దేవేందర్ రెడ్డి, పరమేష్, శ్రీశైలం, రాజు, వెంకటయ్య పాల్గొనడం జరిగింది.

# కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా...

బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం మానుకోవాలి...
కల్వకుర్తి,ఆమనగల్లు మున్సిపాలిటీల అభివృద్ధికి 30 కోట్లు ప్రత్యేక నిధులు...
పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కల్వకుర్తి ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు...
ప్రతిపక్ష నాయకులను గౌరవిస్తా కలిసి అభివృద్ధి చేద్దాం...
ప్రజా పాలనలో ప్రతి మండలానికి ఓ గ్రంథాలయం...
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...

**కల్వకుర్తి సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి):** కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.బుధవారం కల్వకుర్తి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు ఆరోపణలను మానుకోవాలని హితవు పలికారు. కల్వకుర్తి, ఆమనగల్లు మున్సిపాలిటీల అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నగర అభివృద్ధి సంస్థ నుంచి 30 కోట్లు ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.కల్వకుర్తి ఆమనగల్లు మున్సిపాలిటీల అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కల్వకుర్తి ప్రాంతం పూర్తి స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.ప్రతిపక్ష నాయకులను తాను గౌరవిస్తానని కల్వకుర్తి నియోజకవర్గాన్ని కలిసి అభివృద్ధి చేయడానికి తను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ప్రజాపాలనలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి త్వరలోనే ప్రతి మండలానికి ఓ గ్రంథాలయం ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నగర అభివృద్ధి సంస్థ నుంచి విడుదలైన 15 కోట్ల నిధులతో కల్వకుర్తి మున్సిపాలిటీ రూపురేఖలు మారనున్నాయని ఈ



సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

**విద్యారంగంపై సీఎం ప్రత్యేక దృష్టి...**

రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారగొండ వెంకటేష్... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంపై ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని త్వరలోనే విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు జరుగుతాయని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారగొండ వెంకటేష్ పేర్కొన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇంటర్నేషనల్ స్థాయి సమీకృత పాఠశాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి,టీ షాట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డి,కల్వకుర్తి, వెల్దండ మాజీ సర్పంచ్లు బృంగి ఆనంద్‌కుమార్,భూపతిరెడ్డి,జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ మసూద్,పాలెపు కొండల్, రమాకాంత్ రెడ్డి,ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు రేష్మబేగం,మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్, నాయకులు జమ్ముల శ్రీకాంత్, చంద్రకాంత్ రెడ్డి,రెహానాబేగం, దున్న భాస్కర్,పడకంటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# చింతలపల్లి జగదీశ్వర్ రావు జన్మదిన వేడుకలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్.



**కొల్లాపూర్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి.** పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర. తెలంగాణ పీసీసీ సభ్యులు, కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు జన్మదినం వేడుకలకు ముఖ్యఅతిథిగా పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్. మండలం మార్కెట్ చైర్మన్ దండు నరసింహా. హాజరై కేక్ కటింగ్ చేసి చింతలపల్లి జగదీశ్వరరావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించి చింతలపల్లి జగదీశ్వర కు శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ఒకరినొకరు కేక్ తినిపించుకొని సంతోషం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో .మాజీ సర్పంచులు వి. సత్యం,బి.కుర్మయ్య మాజీ ఎంపిటిసిలు డి రవికుమార్,తలారి ఖాజా, డాక్టర్ గాదరి చంద్రశేఖర్,ఆదిరాల నర్సింహా, బ్యాగారి మల్లేష్,మొల్కలపల్లి రామస్వామి బి సాయిబాబు ,శ్రీను, స్వామి షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి పెద్ద పీట

**6 గ్యారంటీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం**

**విలేఖరులతో పెబ్బేర్ కాంగ్రెస్ నాయకులు**




**పెబ్బేర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం పది ఏళ్లలో 7లక్షల కోట్ల అప్పు మిగిలిందని ఆరోపించారు బుధవారం పెబ్బేర్ విలేఖరుల కార్యాలయంలో మున్సిపాలిటీకి వనపర్తి ఎమ్మెల్యే భారీగా నిధులు మంజూరు చేశారని మున్సిపల్ అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామనివారన్నారు.పెబ్బేర్ మున్సిపాలిటీకి భారీ నిధులను మంజూరు చేయించిన -ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డివనపర్తి అభివృద్ధి ప్రదాత శ్రీ తూడి మేఘా రెడ్డి పెబ్బేరు మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా నగర అభివృద్ధి సంస్థ ప్రత్యేక నిధుల నుండి :254 ద్వారా ?15 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేడు ప్రెస్ క్లబ్ లో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రాములు యాదవ్ గాబ్బేరు మున్సిపాలిటీకి భారీ నిధులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పెబ్బేరు మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా నగర అభివృద్ధి సంస్థ ప్రత్యేక నిధుల.పెబ్బేర్ మున్సిపాలిటీకి తూడి మేఘారెడ్డి పెబ్బేరు మున్సిపాలిటీ వనపర్తి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి,జిల్లా సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ అశ్విని సత్యాన్నారాయణ,డైరెక్టర్ రామన్ గౌడ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,జిల్లా సెల్ మాజీ కోశాధికారి దుపం సర్వేష్, మండల నాయకులు దయాకర్ రెడ్డి,మైనర్టీ నాయకులు షకీల్,యుగేందర్ రెడ్డి,టౌన్ ఉపధ్యక్షులు సునీల్ కుమార్,వీరాస్వామి నాయుడు,యువనాయకులు రణధీర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# "కొప్పునూర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం

**చిన్నంబావి, మండలం సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండలంలోని కొప్పునూర్ గ్రామ పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజున "పోషణ మాసం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా పలు ఈ కార్యక్రమాలు అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా పెబ్బేర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ.ఏ ఝాన్సి హాజరయ్యారు ఈ సందర్భంగా సిడిపిఓ ఏ ఝాన్సి మాట్లాడుతూ పోషకాహార లోపం "సమాజ అభివృద్ధికి" అడ్డంకిగా మారకూడదన్నారు. ప్రతి అంగన్వాడి టీచర్ తన పరిధిలో ఉన్న బాలింతలు,గర్భిణీ స్త్రీలు ,చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను తెలియజేయాలని తెలిపారు. ఆకుకూరలు ,పప్పులు, గుడ్లు, పాలు వంటివి తీసుకోవడం ద్వారా లభించే ప్రోటీన్స్, విటమిన్స్ ,మినరల్స్ మన శరీర రక్షణకు ముఖ్యమైనవని అన్నారు .వీటి గురించి సమాజంలో అవగాహన పెంచి పోషణ లోపం లేని సమాజం నిర్మించడానికి అందరం కృషి చేయాలని







తెలియచేశారు.పోషకారం, ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, చిన్న పిల్లల తల్లులుతో ప్రతిజ్ఞ చేయించారు.ప్రీస్కూల్ పిల్లల శాతాన్ని పెంచాలని అంగన్ వాడి టీచర్లను ఆదేశించారు. అనంతరం అంగన్ వాడి కేంద్రంలో సంబరాలు నిర్వహించారు.పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిన అంగన్వాడీ సిబ్బంది, అన్న ప్రసన్న అనే కార్యక్రమ నిర్వహించారు. ఇందులో చిన్నారులకు పోషకాహారంతో కూడిన ప్రత్యేక ఆహారాలను అందించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎండి ఖాజా భాను, ఏ మణెమ్మ లింకపల్లి మన్నెమ్మ ఆయలు, లక్ష్మి ఎ ఎన్ యం, ఆశ వర్కర్స్,గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి



: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** అక్టోబర్ 20 నుండి నవంబర్ 7 వరకు నిర్వహించనున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై బుధవారం జిల్లా కలెక్టర్ దేవరకద్ర నియోజకవర్గం శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి తో కలిసి సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం సమావేశ మందిరం లో జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం వివిధ శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అందుకనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 20 న ప్రారంభమవుతాయని, బ్రహ్మోత్సవాలలో భాగంగాఅక్టోబర్ 22 న స్వామివారి కల్యాణోత్సవం, అక్టోబర్ 26 న అమ్మాపురం గ్రామం నందు శ్రీ కురుమూర్తి స్వామి వారి స్వర్ణ ఆభరణాలకు పూజా కార్యక్రమం, స్వామి వారికి స్వర్ణాభరణం లతో అలంకారోత్సవం, అక్టోబర్ 28 న ఉద్దాల ఉత్సవం ఉంటాయని కలెక్టర్ తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు వివిధ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తాగునీరు, పారిశుద్ధ్య కమిటీ, ఆహార కమిటీ, ఫెస్టివల్ కమిటీ, లా అండ్ ఆర్డర్ కమిటీ వంటి ముఖ్యమైన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం తాగునీరు, పారిశుధ్యం, టాయిలెట్లు, బందోబస్తు, రవాణా సౌకర్యాలు, వాహనాల పార్కింగ్ ఏర్పాటుకు ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. బందోబస్తులో భాగంగా జాతర నిర్వహించే ప్రదేశంలో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున ప్రథమ చికిత్సతో పాటు, అవసరమైన అంబులెన్స్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్ అండ్ బి ద్వారా బారికేడింగ్ తో పాటు, రహదారులకు ప్యాచ్ వర్కులు,రిపేర్ చేయించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ రోడ్ల గుంతలు పూడ్చాలని, రిపేర్ లు మిషన్ భగీరథ శాఖ ద్వారా త్రాగు నీరు సరఫరా లో ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. షవర్లు పెట్టాలని,, 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, అదేవిధంగా జనరేటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ ద్వారా అవసరమైనంతమంది సిబ్బందిని ఏర్పాటు చేసి బెల్ట్ షాపులను మూసి వేయడమే కాకుండా, మద్యం అమ్మకాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. భక్తులకు అన్ని విషయాలు తెలిసే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ ద్వారా తగినన్నీ బస్సులు నిర్వహించాలని, పంచాయతీ శాఖ ద్వారా శానిటేషన్ కు ఎక్కువ మంది సిబ్బందిని ఏర్పాటు చేసి పారిశుధ్య సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. బ్రహ్మోత్సవాలపై జిల్లాలోని ప్రజలతో పాటు ,ఇతర ప్రాంతాలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం గావించాలని డి.పి.ఆర్.ఓ ను ఆదేశించారు. ముఖ్యమైన రోజులలో అవసరమైతే ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులతో బ్రహ్మోత్సవాలు నిర్వహించే స్వామివారి దేవాలయం ను సందర్శించి సమీపంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి ఏర్పాట్ల పై సమీక్షించ నున్నట్లు తెలిపారు.పోలీస్ శాఖ ద్వారా బందోబస్తు, శాంతి భద్రతలు,ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దేవరకద్ర నియోజకవర్గం శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పేదల తిరుపతి గా పేరు గాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని, ఆయా శాఖల అధికారులు కలిసికట్టుగా బాధ్యత గా సమన్వయ తో పని చేసి జాతర ను విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. అక్టోబర్ 26 న అలంకార ఉత్సవం, అక్టోబర్ 28 న ఉద్దాల ఉత్సవం ప్రధాన ఘట్టాలని తెలిపారు. ముఖ్యంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే రోజుల్లో ఆయా శాఖల అధికారులు ముఖ్యంగా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలీస్ శాఖ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అన్నారు. దేవరకద్ర నుండి కురుమూర్తి దేవాలయం కు వచ్చే దారిలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద రోడ్లు రిపేర్ చేయాలని ఆదేశించారు. ఆర్.టి.సి.భక్తులకు ఉమ్మడి మహబూబ్ నగర్, హైదరాబాద్ నుండి వచ్చే భక్తులకు బస్సు లు ఏర్పాటు చేయాలని అన్నారు. టాయిలెట్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ లైటింగ్ కు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు పర్యవేక్షించాలని సూచించారు. సామాన్య భక్తుల దర్శనం కు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. జిల్లా ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ జాతర లో బందోబస్తు,ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ నియంత్రణ ఏర్పాట్లు పోలీస్ శాఖ ద్వార నిర్వహించనున్నట్లు తెలిపారు.షి టీమ్ లను, మఫ్టీ టీమ్ లను ఏర్పాటు చేసి దొంగా తనాలు జరగకుండా పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయం చైర్మన్ గోవర్ధన్ , ఆలయ ఈ.ఓ.మదనా రెడ్డి, జిల్లా అధికారులు, చిన్నచింతకుంట మండలం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ కిక్ బాక్సింగ్ సంఘాలతో జాగ్రత్త

**కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలి**

**తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి**

**హైదరాబాద్ :** కిక్ బాక్సింగ్ పేరిటనకిలీ సంఘాలు ఇచ్చే బోగస్ సర్టిఫికెట్లు తో క్రీడాకారులకు నష్టం కలిగించవద్దని తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈరోజు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం మహిపాల్ కోశాధికారి పి శ్రీనివాస్ లు మాట్లాడుతూ, తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, మరియు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ గుర్తింపు ఇచ్చిన ఏకైక సంఘం అని, జాతీయ కిక్ బాక్సింగ్ సంస్థ వాకో ఇండియా కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ ను యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం గుర్తించిందని తెలిపారుతెలంగాణ రాష్ట్రంలో అన్ని అధికారిక గుర్తింపులు ఉన్న ఏకైక సంస్థ తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ 2017లో స్థాపించబడి అప్పటినుండి దాని పరిధిని దినదినం విస్తరిస్తూ దాదాపు 25 జిల్లాల్లో పటిష్టమైన సభ్యత్వం నాయకత్వం ఉందని వారు తెలిపారు.ఉండగా కొంతమంది అనధికారికంగా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ పేరిట చెల్లుబాటు కానీ రిజిస్ట్రేషన్ లతో క్రీడాకారులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీని నుండి కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వారు నిర్వహించే పోటీలకు వారు ఇచ్చే సర్టిఫికెట్లకు ఎటువంటి గుర్తింపు లభించదని వారు తెలిపారు. కాబట్టి బోగస్ సంఘాలతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కిక్ బాక్సింగ్ క్రీడా పట్ల వారికి అభిమానం ఉంటే తమతో కలిసి పని చేయాలని అంతేకానీ చెల్లుబాటు కానీ సంఘాలు పెట్టి క్రీడాకారుల మోసం చేయడం తగదన్నారు. అధికారికంగా అన్ని గుర్తింపులు ఉన్న తమ సంఘం కు సహకరించాలని క్రీడాకారులకు వారి తల్లిదండ్రులకు క్రీడా అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## దుర్గా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దసరా పండుగ భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలి

**జగిత్యాల ట్రాఫిక్,పట్టణ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ**

**జగిత్యాల :** దుర్గా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దసరా పండుగను ప్రశాంతంగా జరిగే విధంగా భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు,కేసు డైరీ, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పాత నేరస్తుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 బీ 7 గస్తీ నిర్వహించాలని సూచించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాలు, దసరా వేడుకలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని అన్నారు.